క్లుప్తంగా

నేడు హసనాపురంలో గడప గడపకు మన ప్రభుత్వం

రామాపురం : మండలంలోని హసనాపురం గ్రామ పంచాయతీలో బుధ, గురువారాలలో చింతలవాండ్లపల్లె నుంచి గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమానికి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి హాజరవుతున్నట్లు ఎంపీడీఓ హైదర్‌వలి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, అన్ని శాఖల అధికారులు తప్పక హాజరుకావాలని తెలిపారు.

నేడు రెడ్డిపల్లెలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం

పుల్లంపేట : మండల పరిధిలోని రెడ్డిపల్లెలో నేడు బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ రఘురాం తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీపీ ముద్దా బాబుల్ రెడ్డి హాజరుకానున్నారని, ప్రజలు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొని వైద్యంతోపాటు మందులను పొందాలని వారు సూచించారు.

ఆర్టీసీ హెవీ డ్రైవింగ్ స్కూల్‌లో ఉత్తమ శిక్షణ



లైసెన్స్ సర్టిఫికెట్‌ను అందజేస్తున్న అధికారులు

రాజంపేట : రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆధ్వర్యంలో హెవీ డ్రైవింగ్ స్కూల్‌లో ఉత్తమ శిక్షణ అందజేస్తున్నట్లు రాజంపేట మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ వినోద్‌కుమార్ మంగళవారం అన్నారు. రాజంపేట ఆర్టీసీ డిపో పరిధిలో శిక్షణ పూర్తి చేసుకున్న డ్రైవర్లకు హెవీ లైసెన్స్ సర్టిఫికెట్‌ను డీఎం ఆధ్వర్యంలో డ్రైవింగ్ కార్యాలయంలో ఆయన పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ డ్రైవింగ్ స్కూల్‌లో నేర్చుకున్న హెవీ డ్రైవర్లకు ఆర్టీసీలో పనిచేసే అవకాశాలు ఉంటాయన్నారు. డిపో మేనేజరు రమణయ్య మాట్లాడుతూ రాజంపేట ఆర్టీసీ డిపోలో 15వ బ్యాచ్ హెవీ డ్రైవింగ్ శిక్షణ త్వరలో ప్రారంభిస్తున్నట్లు పేర్కొన్నారు. కేవలం 16మందికే అవకాశం కల్పిస్తున్నామన్నారు. శిక్షణకు అర్హులైన వారు మాత్రమే త్వరపడాలని, పూర్తి వివరాల కోసం 9959225775(డీఎం, రాజంపేట), 7382868536 (బాషా, ఆర్టీసీ ట్రైనర్)లను సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో డిపో పర్సనల్ అసిస్టెంట్ మేనేజరు దాసరి కృష్ణమూర్తి గౌడ్, డిపో ఆఫీసు అధికారి మోడపోతుల రమణయ్య, ఆర్టీసీ విజిలెన్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వివాహానికి సరుకుల వితరణ

రాయచోటి అర్బన్ : పట్టణానికి చెందిన ఒక నిరుపేద అడబిడ్డ వివాహానికి స్థానిక జిన్నా సేవా సంస్థ ప్రతినిధులు తమవంతుగా వంట సరుకులను వితరణ చేశారు. పట్టణంలోని బేతల్ కాలనీకి చెందిన ఉస్మాన్‌బాషా ఆటోను నడుపుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటూ వస్తున్నాడు. ఇటీవల కుమార్తె వివాహ నిశ్చయం కావడంతో సహాయం కోసం జిన్నా సేవా సంస్థ అధ్యక్షుడు షరీఫ్‌ను ఆశ్రయించాడు. స్పందించిన షరీఫ్ తనవంతుగా ఆడబిడ్డ వివాహానికి అవసరమైన రూ.10వేలు విలువ చేసే వంటసరుకులను సహాయంగా అందించారు. దీంతో ఉస్మాన్‌బాషా కుటుంబీకులు సంస్థ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

దూదేకుల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎంపిక



షబ్బీర్‌కు నియామక పత్రాన్ని అందజేస్తున్న రాష్ట్ర నాయకుడు సుంకేసుల బాదుల్లా

రాయచోటి టౌన్ : అన్నమయ్య జిల్లా దూదేకుల ముస్లిం సంఘం జిల్లా సహాయ కార్యదర్శిగా రాయచోటి పట్టణానికి చెందిన వల్లూరు మహమ్మద్ షబ్బీర్‌ను ఎంపిక చేసినట్లు ఆ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకేసుల బాదుల్లా తెలిపారు. ఈ మేరకు ఆయనకు మంగళవారం నియామక పత్రాన్ని అందజేశారు. షబ్బీర్ దూదేకుల సమస్యల పరిష్కారానికి చేసిన కృషికి ఈ బాధ్యతలు అప్పగిస్తున్నట్లు ఆయన చెప్పారు. కార్యక్రమంలో కడప జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నూర్‌బాషా, నాగూరు కుళ్లాయప్ప, రూపనగుడి సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ రోడ్లకు మహర్దశ

రైల్వేకోడూరు అర్బన్ : గ్రామీణ ప్రాంత రోడ్లు అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి మంగళవారం తెలిపారు. మండలంలోని రాఘవరాజుపురం, సారమానుపోడు, బొజ్జావారిపల్లి మార్గంలో నిర్మించిన సీసీ రోడ్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగేశ్వరరెడ్డితో కలిసి పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ రూ. 1.90 కోట్ల నిధులతో నిర్మించిన సీసీ రోడ్లు రాఘవరాజుపురం పంచాయతీలోని అన్ని ప్రాంతాలకు అనుసంధానమై రైతులకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. అలాగే నాణ్యతా ప్రమాణాలకు ఏ మాత్రం తగ్గకుండా సీసీ రోడ్డు ఏర్పాటు చేశామన్నారు. అనంతరం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగేశ్వరరెడ్డి నాణ్యతా ప్రమాణాలను స్వయంగా పరిశీలించారు. రాజుగోపాల్, కన్నా, కృష్ణారెడ్డి, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దేశానికే ఆదర్శం 'జగనన్న ఆరోగ్య సురక్ష'



రాజంపేట టౌన్: బాలుడికి వైద్యం అందిస్తున్న దృశ్యం



రాయచోటి అర్బన్: వైద్యసేవలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి



పెనగలూరు: మందులను పంపిణీ చేస్తున్న వైద్యులు, వైద్య సిబ్బంది

రాయచోటి అర్బన్ : రాష్ట్రంలో జగనన్న ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం దేశానికే ఆదర్శమని ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. మున్సిపాలిటీలోని బండ్లపెంట దర్గా వద్ద ఉన్న పట్టణ ఆరోగ్యకేంద్రంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని మున్సిపల్ చైర్మన్ ఫయాజ్‌బాషాతో కలిసి మంగళవారం ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి సందర్శించారు. రోగులతో మమేకమై వారికి అందుతున్న వైద్య సేవలపై ఆయన ఆరాతీశారు. కార్యక్రమంలో డీఎం అండ్‌హెచ్ఓ కొండయ్య, మున్సిపల్ కమిషనర్ గంగా ప్రసాద్, వైస్ చైర్మన్ ఫయాజుర్ రహిమాన్, తబ్రేజ్ ఖాన్, వైఎస్ఆర్‌సీపీ నేతలు జమాల్‌ఖాన్, హబీబుల్లా ఖాన్, సుగవాసి పద్మావతి, ఆసిఫ్‌అలీఖాన్, సుగవాసి ఈశ్వర్, ఫయాజ్ అహమ్మద్, సుగవాసి శ్యామ్, గువ్వల బుజ్జి బాబు, ఇర్షాద్, అయ్యవారురెడ్డి, హజరత్ ఖాదర్‌వలీ, విక్కీ దేవేంద్ర, జావీద్, అమీర్, వైద్యులు మహేశ్వరరాజు, ప్రసాద్, ఎంపీహెచ్ఈఓ ప్రసాద్‌బాబు, మున్సిపల్ ఆర్ఐ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

వీరబల్లె (రాయచోటి టౌన్) : వీరబల్లె మండల పరిధిలోని మట్లి గ్రామంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. మంగళవారం మట్లి గ్రామంలోని గ్రామ హెల్త్ క్లినిక్ సెంటర్ వద్ద ఆ గ్రామ సర్పంచ్ సోమారపు నాగార్జునాచారి ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. శిబిరంలో 550 మందికి పైగా ప్రజలకు వైద్య సేవలు అందించి, మందులు పంపిణీ చేశారు. అందించారు. సర్పంచ్ నాగార్జునాచారి గ్రామ ప్రజలకు భోజన వసతిని ఏర్పాటు చేశారు.

రాజంపేట టౌన్ : రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రవేశ పెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తుంది. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ఈడిగపాళెం, ఉస్మానగర్ సచివాలయాల పరిధిలోని ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చారు. ప్రజలు తమ జబ్బులను తెలియచేయగా వైద్యులు వారికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు పంపిణీ చేశారు.

పెనగలూరు : జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి విశేష స్పందన లభించిందని కట్టావారిపల్లి సర్పంచ్ బాల మోహనమ్మ అన్నారు. మంగళవారం కట్టావారిపల్లి సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం సర్పంచ్ బాలు మోహనమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. శిబిరంలో 384 ఓపీలు జరిగాయని, వచ్చిన ప్రతి ఒక్కరికీ బీపు, షుగర్ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు.

సిద్దవటం: ప్రజల ముంగిటకే జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య సేవలను నిర్వహిస్తున్నామని ఎంపీడీఓ జవహర్ బాబు తెలిపారు. మండలంలోని టక్కోలి గ్రామంలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఇందులో 280 మంది పేషంట్లు వైద్య సేవలను పొందారన్నారు. కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ మండల కన్వీనర్ నీలకంఠారెడ్డి, శివారెడ్డి, ఉప సర్పంచ్ శివరామిరెడ్డి, వెంకటేష్, నాగరాజు శర్మ, టక్కోలి క్రిష్టారెడ్డి, తహసీల్దారు లక్ష్మీదేవి, వైద్యులు, అంగన్వాడీ వర్కర్‌లు, ఆశావర్కర్‌లు తదిరతరులు పాల్గొన్నారు.

సంబేపల్లె : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంతో సంపూర్ణ ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా మారుతుందని సర్పంచ్ రఘునాథరెడ్డి, ఎంపీటీసీ శ్రీధర్ రెడ్డిలు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని గురిగింజకుంట పంచాయతీలో సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ మద్దిలేటి, ఎంపీడీఓ నరసింహులు, తహసీల్దార్ మహేశ్వరి బాయ్, వడ్డి వెంకటరమణారెడ్డి, వైద్యులు, వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

చిన్నమండెం : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్షతో ప్రజలందరికీ వైద్యం అందుతుందని ఎంపీడీఓ దివ్య, ఎంపీటీసీ శ్యామ్‌లు పేర్కొన్నారు. మండల పరిధిలోని మల్లూరు గ్రామ సచివాలయంలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. 308 మంది రోగులు శిబిరంలో పరీక్షలు జరిపించుకున్నారు. అనంతరం మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అమ్మాజీ, వైద్యులు డా.రియాజ్, డా.సునీత, డా.సంయుక్త, డా.గౌరి, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

రాజంపేట రూరల్ : సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రజల ఆరోగ్యానికి రక్షణ కవచంలా పనిచేస్తుందని వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు కొండూరు విశ్వనాథరాజు కొనియాడారు. మండల పరిధిలోని మదనగోపాలపురం గ్రామ సచివాలయంలో మంగళవారం వేడుకగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ పెంచలయ్య, ఉప సర్పంచ్ కొండూరు రుద్రనారాయణరాజు, ఎంపీటీసీ ఎ.మధుబాబు, పంచాయతీ సెక్రటరీ రజియా, వైఎస్సార్‌సీపీ నాయకులు, వైద్యాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాయచోటి అర్బన్ : జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేదల పాలిట రక్షణ కవచమని ప్రముఖ వైద్యుడు, వైఎస్ఆర్‌సీపీ నేత సత్యనారాయణరెడ్డి పేర్కొన్నారు. రాయచోటి రూరల్ మండలం శిబ్యాల కస్పాలో నిర్వహించిన ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆయన ఎంపీడీఓ మల్‌రెడ్డితో కలసి పాల్గొన్నారు. శిబిరంలో వైద్యులు సత్యనారాయణరెడ్డి, స్రవంతి, దివ్యవాణి, శారదలు 472 మందికి వైద్యపరీక్షలు నిర్వహించి 56 మందిని మెరుగైన వైద్యం కోసం పైఆసుపత్రులకు రెఫర్ చేశారు. కార్యక్రమంలో శిబ్యాల సర్పంచ్ నాగమణి, మండల ప్రత్యేకాధికారి రాజశేఖరరెడ్డి, యండపల్లె పీహెచ్‌సీ వైద్యురాలు శారద, విశ్వనాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గాలివీడు : రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని గ్రామాల్లో ప్రజల ఆరోగ్యం కోసం ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ జల్లా పద్మావతమ్మ, నూలివీడు సర్పంచ్ ఉమాపతిరెడ్డిలు అన్నారు. మంగళవారం సీసీ పల్లె గ్రామంలో ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష కార్యక్రమానికి ముఖ్యఅతిథి హాజరై కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. రాష్ట్ర ప్రజల ఆరోగ్యంపై రాష్ట్ర ప్రభుత్వం ఎంతో శ్రద్ధతో జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని తీసుకువచ్చిన్నారు. అన్ని రోగాలకు ఉచితంగా చికిత్సలు అందించి ఉచితంగా మందులను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శేఖర్‌నాయక్, సర్పంచ్ క్రిష్టారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు రామేశ్వర్‌రెడ్డి, బయారెడ్డి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



రాయచోటి టౌన్: సర్పంచ్ నాగార్జునాచారి



రాజంపేట రూరల్ మండలం ఎంజీ పురంలో..

భూ ఆక్రమణలు చేస్తే చర్యలు

సిద్దవటం : మండలంలోని పెద్దపల్లి రెవెన్యూ సర్వే నెంబర్ 937లోని భూ అక్రమాల పనులు చేపట్టినా చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని కడప రేంజర్ ప్రసాద్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన సర్వే నెంబర్ పరిధిలోని భూములకు సంబంధించి మంగళవారం మ్యాప్ పాయింట్లను పరిశీలించారు. అనంతరం రేంజర్ ప్రసాద్ మాట్లాడుతూ సర్వే నెంబర్ 937లో రెవెన్యూ శాఖ నుంచి భూ బదాలింపు జరిగిందన్నారు. సమగ్ర సర్వే జరిగేంత వరకు ఈ భూముల్లో చెట్లు కొట్టడం గాని, జేసీబీ యంత్రాలతో చదును చేస్తే వారిపై చర్యలు తప్పవన్నారు. సర్వే నెంబర్ 937లో రెవెన్యూ, అటవీ శాఖల ఆధ్వర్యంలో సర్వే చేస్తున్నామన్నారు. సర్వే పూర్తయ్యే వరకు ఈ ప్రాంతంలో ఎలాంటి పనులు చేపట్టకూడదని రేంజర్ అన్నారు. కార్యక్రమంలో మండల సర్వేయర్ సుధాకర్, వీఆర్ఓ రజని, సచివాలయ సర్వేయర్ ఖలందర్, అటవీశాఖ బీటు అధికారి గంగాధర్, ఫారెస్టు సిబ్బంది పాల్గొన్నారు.

తల్లిదండ్రులు సహకరిస్తే వంద శాతం ఫలితాలు



సమావేశంలో పాల్గొన్న తల్లిదండ్రులు

రాజంపేట టౌన్ : తల్లిదండ్రులు సహకరిస్తే వంద శాతం ఫలితాలను సాధిస్తామని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్వీ రమణరాజు తెలిపారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం విద్యార్థుల తల్లిదండ్రులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వచ్చే ఏడాది జరిగే ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో అత్యుత్తమ మార్కులు సాధించేందుకు తమ అధ్యాపక బృందమంతా ఇప్పటి నుంచే ఒక ప్రణాళికను రూపొందించుకొని అందుకు అనుగుణంగా విద్యార్థులను సిద్ధం చేస్తోందన్నారు.
ఈ ఏడాది జిల్లాలోనే అత్యుత్తమ ఫలితాలు సాధిస్తామన్న నమ్మకం తమకు ఉందన్నారు. అయితే తల్లిదండ్రులు కూడా తమ పిల్లలు ఇంటి వద్ద సమయం వృథా చేయకుండా చదివిస్తే తాము అనుకున్న ఫలితాల సాధన సులువుగా సాధ్యమవుతుందని ప్రిన్సిపాల్ ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు చంద్రమోహన్, రవిచంద్రనాయుడు, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

మా రేషన్ ఏమైందో తెలపండి?

గత రెండు నెలలుగా రేషన్ ఇవ్వడం లేదంటూ నిరసన తెలిపిన మహిళలు



నిరసన తెలుపుతున్న రామక్రిష్టాపురం మహిళలు

సిద్దవటం : మండలంలోని మాధవరం-1 గ్రామ పంచాయతీలోని రామక్రిష్టాపురం గ్రామ మహిళలు గత రెండు నెలలుగా తమకు రేషన్ బియ్యం అందలేదని మంగళవారం గ్రామంలోని స్టోర్ వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమకు రేషన్ ఎప్పుడు ఇస్తారని రేషన్ వాహనదారున్ని అడిగితే సమాధానం చెప్పలేదన్నారు. తమ దగ్గర వేలిముద్రలు వేయించుకొని కూడా సరుకులు ఇవ్వలేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంటివద్దకే వచ్చి రేషన్ ఇస్తారని వాహనాలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తే మీకు రేషన్ బదులు డబ్బులు ఇస్తామని తీసుకొని పోండి అంటూ ఎండీయూ ఆపరేటర్ శంకర్ అన్నారన్నారు. తమకు చెందాల్సిన రేషన్ ఎక్కడికి వెళ్లిందో తెలపాలని వారు డిమాండ్ చేశారు. ఉన్నతాధికారులైనా స్పందించి తమకు రేషన్ బియ్యం మంజూరు చేయించాలని వారు కోరుతున్నారు.
ఈ విషయమై వీఆర్ఓ గౌస్ పీర్‌ను వివరణ కోరగా గత నెలలో వాహనం చెడిపోవడంతో రామక్రిష్టాపురం గ్రామానికి రేషన్ పంపిణీకి వెళ్లలేకపోయామన్నారు. గత నెలలో మిగిలిన బియ్యం డీలర్‌కు స్వాధీనం చేశారని చెప్పారు. ఈనెల 10వ తేదీ వరకు సర్వర్ సమస్యతో మిషన్‌లు పనిచేయలేదన్నారు. ఈరోజు సాయంత్రం 5 గంటల నుంచి ఆఫ్‌లైన్‌లో బియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు. బుధవారం నుంచి అన్నీ ప్రాంతాల్లో ఆఫ్‌లైన్‌లో బియ్యం పంపిణీ చేస్తామని వీఆర్ఓ తెలియజేశారు.

పల్వరైజింగ్ మిల్లులకు సహకారం అందించండి



సమస్యలను సీపీఓ సుదర్శన్ రెడ్డికి వివరిస్తున్న మిల్లుల యజమానులు

ఓబులవారిపల్లె : మంగంపేట ఏపీఎండీసీ గనులపై ఆధారపడిన పల్వరైజింగ్ మిల్లుల మనుగడకు సహకరించాలని పల్వరైజింగ్ మిల్లుల యజమానులు మంగళవారం సీపీఓ సుదర్శన్ రెడ్డిని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంగంపేట పరిసర ప్రాంతాలలో దాదాపు 250 మిల్లులకు పైగా ఉన్నాయన్నారు. అయితే వ్యాపారాలు లేక దాదాపు సగానికి పైగా మిల్లులు మూతపడ్డాయన్నారు. టిడిపి ప్రభుత్వంలో పీఎస్‌డీ డిపాజిట్లు, తదితర నిబంధనలు పల్వరైజింగ్ మిల్లులను అణిచివేయాలనే ఉద్దేశంతో ఖనిజ సరఫరాను నిలిపివేసి మిల్లులు మూతపడేటట్టు చేశారని గుర్తు చేశారు. అయితే ప్రస్తుతం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక పల్వరైజింగ్ మిల్లుల సమస్యలు పరిష్కార దిశగా చర్యలు తీసుకున్నారన్నారు. అయినా పలు సమస్యలతో ఇబ్బంది పడుతున్నామని, స్థానిక పల్వరైజింగ్ మిల్లులకు నాణ్యమైన ఖనిజాన్ని సరఫరా చేసి ముడి ఖనిజం ఎగుమతులను నిలిపివేసి పల్వరైజింగ్ మిల్లులను ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో డీఆర్‌సీసీయూ మెంబర్ తల్లెం భరత్ కుమార్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు పోతల లక్ష్మీనారాయణ, గజ్జల శ్రీనివాసులు రెడ్డి, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికుల నియామకానికి అనుమతివ్వండి

సీడీఎంఏ కోటేశ్వరరావుకు మున్సిపల్ చైర్మన్ పోలా వినతి



సీడీఎంఏకు వినతిపత్రం అందజేస్తున్న శ్రీనివాస్‌రెడ్డి

రాజంపేట టౌన్ : జనాభా ప్రాతిపదికన మున్సిపాలిటీలో మరో నలభై మంది పారిశుధ్య కార్మికుల నియామకానికి అనుమతి ఇవ్వాలని మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాస్‌రెడ్డి విజయవాడలో కమిషనర్ అండ్ డైరెక్టర్ మున్సిపల్ అడ్మిన్‌స్ట్రేషన్ (సీడీఎంఏ) కోటేశ్వరరావును కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ విషయాన్ని చైర్మన్ మంగళవారం ఇక్కడి విలేకరులకు తెలిపారు. మున్సిపల్‌శాఖ చట్టం మేరకు రాజంపేట మున్సిపాలిటీకి 130 మంది పారిశుధ్య కార్మికులు ఉండాలన్నారు. అయితే ప్రస్తుతం 83 మంది మాత్రమే కార్మికులు ఉన్నారని తెలిపారు. వీరిలోనూ కొంతమందిని ట్రాక్టర్ డ్రైవర్లుగా విధులు నిర్వర్తిస్తున్నారని తెలిపారు. అందువల్ల మరో 40 మంది పారిశుధ్య కార్మికుల నియామకానికి అనుమతి ఇస్తే పట్టణంలో మరింత పరిశుభ్రమైన వాతావరణాన్ని తీసుకొచ్చేందుకు వీలవుతుందన్నారు. 40 మంది పారిశుధ్య కార్మికుల నియామకానికి సహకరించాలని కోరారు. ఇందుకు ఆయన సానుకూలంగా స్పందించారన్నారు. అలాగే పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ చీఫ్ ఆనందరావును కలిసి అమృత్-2 పథకానికి సంబంధించిన టెండర్లను వెంటనే పిలవాలని కోరినట్లు చైర్మన్ తెలిపారు.

బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ప్రశాంత్

మదనపల్లె : అన్నమయ్య జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శిగా మదనపల్లెకు చెందిన యల్లంపల్లె ప్రశాంత్ నియమితులయ్యారు. అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు సాయిలోకేష్, మంగళవారం యల్లంపల్లె ప్రశాంత్‌ను ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ నియామకపత్రం అందించారు. బీజేవైఎం కార్యకర్తగా, కార్యవర్గసభ్యుడిగా, రాష్ట్ర కోఆర్డినేటర్‌గా, రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా, జిల్లా ప్రధానకార్యదర్శిగా పార్టీలో పలు కీలక బాధ్యతలను ప్రశాంత్ నిర్వహించారు.

మహిళలు ఆర్థిక సుస్థిరతను పెంపొందించుకోవాలి



మాట్లాడుతున్న ఎంపీపీ మేడా విజయభాస్కర్‌రెడ్డి

నందలూరు (రాజంపేట) : మహిళలు ఆర్థిక సుస్థిరతను పెంపొందించుకోవాలని ఎంపీపీ మేడా విజయభాస్కర్ రెడ్డి కోరారు. గ్రామీణ పేదరిక నిర్మూలన ప్రణాళిక (విలేజ్ ప్రావర్టీ రీడక్షన్ ప్లాన్)పై యానిమేటర్లకు శిక్షణా కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీఎం వసుంధర మాట్లాడుతూ ఎస్‌హెచ్‌జీ సభ్యులు రుణాలు పొంది వ్యక్తిగతంగా అభివృద్ధి సాధించాలని సూచించారు. అభివృద్ధి ప్రణాళికలు ద్వారా జీవనోపాధులు మెరుగుపరుచుకొని గ్రామ పంచాయతీ ద్వారా వచ్చే అన్ని రకాల సేవలను వినియోగించే విధంగా తయారు కావాలన్నారు.

ప్రపంచ విప్లవకారుడు చే గువేరా



చేగువేరా చిత్రపటానికి నివాళులర్పిస్తున్న అంకన్న

రామాపురం : ప్రపంచ విప్లవకారుడు చేగువేరా అని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం.అంకన్న అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని డాక్టర్ అంబేడ్కర్ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర కళాశాలలో చేగువేరా 56వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో జిల్లా పీడీఎస్‌యూ నాయకులు రామచంద్ర, రామరాజు, నరేంద్ర, మునిస్వామి, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరి

పుల్లంపేట : ద్విచక్ర వాహనదారులు రోడ్డు మీద ప్రయాణించేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని పుల్లంపేట ఎస్ఐ రఘురాం తెలిపారు. మంగళవారం సాయంత్రం రెడ్డిపల్లి వద్ద వాహనదారులతో సమావేశం నిర్వహించారు. రోడ్డు ప్రమాదాలు గురించి అవగాహన కల్పించి తగు సూచనలు, సలహాలు చేశారు. వాహనదారులు తప్పనిసరిగా తమ వెంట వాహన ధృవీకరణ పత్రాలు ఉండాలన్నారు. ద్విచక్ర వాహనంలో త్రిపుల్ రైడింగ్ చేయరాదన్నారు. ఆటో డ్రైవర్లు అధిక లోడుతో ప్రయాణించరాదని, ఎవరైనా ట్రాఫిక్ రూల్స్ అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది అమర్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.



వాహనదారులకు సూచనలు ఇస్తున్న ఎస్ఐ రఘురాం

ఓటరు జాబితాలో తప్పులు లేకుండా చర్యలు



ఓటర్ల జాబితాపై సమీక్షిస్తున్న ఆర్డీఓ రామకృష్ణారెడ్డి

రాజంపేట : ఓటర్ల జాబితా సవరణలో భాగంగా ఎవరైనా ఒక వ్యక్తి ఐదు అంతకుమించి క్లెయిమ్స్ ఇచ్చినా, తప్పుడు ఫిర్యాదులు చేసినా అటువంటివారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని రాజంపేట రెవెన్యూ డివిజన్ అధికారి రామకృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం ఆర్డీఓ చాంబరులో ఓటర్ల జాబితాపై రాజకీయ పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్ల జాబితా మార్పులు, చేర్పులు తొలిగింపులపై వచ్చిన ఫిర్యాదులపై సమీక్షించామన్నారు. ఓటర్ల జాబితాను పక్కాగా, పకడ్బందీగా తయారు చేసేందుకు రెవెన్యూ అధికారులు, సిబ్బంది పని చేస్తున్నారన్నారు. ఎటువంటి లోపాలు లేకుండా సవరించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎన్నికల సంఘం ఆదేశాలు, సూచనలు, నియమ నిబంధనల మేరకు ఓటర్ల జాబితా రూపొందించేందుకు కసరత్తు జరుగుతోందన్నారు. ఓటర్ల జాబితాపై రాజకీయపార్టీల నేతలు ఆందోళనకు గురికానవసరం లేదన్నారు. సమావేశంలో బత్యాల చెంగల్‌రాయుడు, పసుపులేటి ప్రవీణ్(టీడీపీ), ప్రాంతీయ వైద్యశాల డైరెక్టర్ ఉమామహేశ్వరరెడ్డి(వైఎస్సార్‌సీపీ), పూల భాస్కర్(కాంగ్రెస్)తోపాటు రాజంపేట తహసీల్దార్లు ఎం.సుబ్రమణ్యంరెడ్డి, సత్యప్రకాశ్, ఆర్డీఓ కార్యాలయ పరిపాలన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కష్టపడి చదివి ఉన్నతంగా ఎదగాలి



మాట్లాడుతున్న సివిల్ జడ్జి షేక్ ఫైజున్నీసా

లక్కిరెడ్డిపల్లె : వినికిడిలేని విద్యార్థులను ఆదుకోవాలని లక్కిరెడ్డిపల్లి సివిల్ జడ్జి షేక్ ఫైజున్నీసా పేర్కొన్నారు. ప్రపంచ మానసిక దినోత్సవం సందర్భంగా న్యాయ విజ్ఞాన సదస్సులో భాగంగా మంగళవారం స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో దివ్యాంగ విద్యార్థుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మానసిక పిల్లలకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధిలో భాగంగా మానసిక ఆరోగ్యం కలిగి ఉన్న వారికి ప్రభుత్వం అందిస్తున్న వినికిడి యంత్రాలను సద్వినియోగం చేసుకొని బాగా కష్టపడి చదివి మంచి భవిష్యత్తుకు ఎదగాలన్నారు. అన్నీ మరచిపోయి మానసిక ఆరోగ్యంగా ఉన్నప్పుడే మంచి ఆలోచనలు, ఉన్నత జ్ఞానం కలిగి ఉంటారన్నారు. మానసిక దివ్యాంగ విద్యార్థులను ఆదరించి వారిని అన్ని విధాల ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంఈఓలు చక్రేనాయక్, వెంకటసుబ్బయ్య, ప్రధానోపాధ్యాయుడు వెంకటేశు, న్యాయవాది చెన్నకృష్ణయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్ పామ్ సాగుపై దృష్టి సారించండి

నందలూరు (రాజంపేట) : ఉద్యానశాఖ, సుమెన్ ఆగ్రో ఇండస్ట్రీస్ ఆధ్వర్యంలో రైతులకు ఆయిల్‌పామ్ సాగుపై మండలంలోని నల్లతిమ్మయపల్లి, లేబాక, ఎర్రచెరువుపల్లి రైతు భరోసా కేంద్రాలలో రాజంపేట ఉద్యాన అధికారి జి.సురేష్ బాబు మంగళవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ పంట సాగుకు ప్రభుత్వం ఉద్యానశాఖ ద్వారా ప్రోత్సాహకాలను అందిస్తుందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతులు హెక్టార్‌కు 143 మొక్కలు నాటుకోవాలని, ఇందుకుగాను ఉద్యానశాఖ నుంచి స్వదేశీ రకానికి హెక్టార్‌కు రూ. 20 వేలు, దిగుమతి రకానికి రూ. 28 వేలు రాయితీ కల్పిస్తుందని తెలిపారు. పంటల సాగు ఖర్చులకు మొదటి నాలుగు సంవత్సరాలకు ప్రతి సంవత్సరం హెక్టార్‌కు రూ. 5250 చొప్పున మొత్తం రూ. 21 వేలు, అలాగే అంతర పంటలు పండించినందుకు నాలుగేళ్లకు హెక్టార్‌కు రూ. 21 వేలు రాయితీ కల్పిస్తుందని తెలిపారు. ఆసక్తిగల రైతులు రైతు భరోసా కేంద్రాలు ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వీహెచ్ఏలు హేమజ్యోతి, వరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

యానిమేటర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న యానిమేటర్లు

రాయచోటి అర్బన్ : యానిమేటర్లకు భద్రత లేని 64 సర్క్యులర్‌ను వెంటనే రద్దు చేయాలని వీఓఏల సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.రాణెమ్మ, జి.రెడ్డెప్పలు డిమాండ్ చేశారు. ఏపీ వెలుగు యానిమేటర్ల సంఘం పిలుపుమేరకు మంగళవారం జిల్లాకు చెందిన యానిమేటర్లు కలెక్టరేట్ ఎదుట 36 గంటల ధర్నాను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ ఎదుట వంటావార్పు కార్యక్రమాన్ని నిర్వహించి నిరసనను తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో పేదరిక నిర్మూలనకు వీఓఏలో ఎనలేని కృషి చేస్తున్నారన్నారు. అలాంటి వారు సర్క్యులర్ - 64 కారణంగా రోడ్డున పడ్డారన్నారు. ప్రభుత్వం 64వ సర్క్యులర్ విడుదలపై పునరాలోచించుకుని వెంటనే రద్దుచేసి యానిమేటర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలంటూ కోరారు. కార్యక్రమంలో సంఘం నేతలు సుబ్రమణ్యం, క్రిష్ణమ్మ, సీపీఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎ.రామాంజులు, అంగన్‌వాడీ వర్కర్ల సంఘం నాయకురాళ్లు భాగ్యలక్ష్మి, బంగారుపాప, ఖాజాబీ, ముంతాజ్ పాల్గొన్నారు.